క్లుప్తంగా

బహుమతుల అందజేత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

నిజాంపేట(మెదక్): ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్‌లో జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న మండలంలోని రాంపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు శుక్రవారం కలెక్టర్ రాహుల్ రాజ్ బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలిచిన ఉపాధ్యాయుడు నరేష్‌ను హెచ్ఎం పద్మారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, చంద్రకాంత్, కుమారస్వామి పాల్గొన్నారు.

మురుగుకాల్వల పరిశీలన



కాళ్లకల్‌లో మురుగు కాల్వలను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ యాదయ్య

మనోహరాబాద్(తూప్రాన్): కలెక్టర్ ఆదేశాల మేరకు తూప్రాన్ డీఎల్పీఓ యాదయ్య శుక్రవారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పట్టాపొలంలోకి గ్రామానికి చెందిన మురుగునీరు పారుతుందని, ఆ మురుగు నీరు రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు పట్టదారు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మురుగు కాల్వలను పరిశీలించినట్లు చెప్పారు. అంతకు ముందు గ్రామంలో పలు వీధుల్లో పర్యటించి చెత్తచెదారం లేకుండా చూడాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వీరి వెంట ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వంటగ్యాస్ రీ ఫిల్లింగ్‌పై విచారణ

వెల్దుర్తి(తూప్రాన్): సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ప్రణీతరెడ్డి దామరంచ గ్రామంలో శుక్రవారం పర్యటించారు. మండలంలోని దామరంచ గ్రామంలో మూడు రోజుల క్రితం ఇండియన్ గ్యాస్ సిబ్బంది అక్రమంగా గ్యాస్‌ను రీ ఫిల్లింగ్ చేస్తూ గ్రామస్తులకు పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ దామరంచలో పర్యటించి విచారణ చేశారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపించి, చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. డీటీ వెంట వెల్దుర్తి ఆర్ఐ జయభారత్‌రెడ్డి ఉన్నారు.

అదనపు గదుల నిర్మాణ పనులు ప్రారంభం



సాక్షి ఎఫెక్ట్..

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమస్యలపై గత నెలలో సాక్షి దినపత్రికలో నిధులు లేక.. గదుల కొరత అనే కథనం ప్రచురితమైంది. దీంతో సంబంధిత అధికారులు స్పందించారు. పీఎంశ్రీ ద్వారా అదనపు గదుల నిర్మాణానికి రూ.27 లక్షలు మంజూరైనట్లు ఏఈ రవీందర్ తెలిపారు. మూడు గదుల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా హెచ్ఎం బాలచంద్రం, విద్యార్థులు, తల్లిదండ్రులు సాక్షికి కృతజ్ఞతలు చెప్పారు.

'ప్రొటోకాల్ పాటించకుంటే ఊరుకునేది లేదు'

చేగుంట(తూప్రాన్): అధికారిక కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించకుంటే ఊరేకునేదిలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం చేగుంటలో ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎలాంటి హోదాలేని కాంగ్రెస్ నాయకులు చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని స్టేజీ పైకి ఆహ్వానించడాన్ని ఆయన తప్పు పట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామ పంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు, గ్రామస్తులు పారిశుద్ధ్య పనులు చేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు ప్రియాంక, ఎఎన్ఎం స్వర్ణలత, హైస్కూల్ హెచ్ఎం నర్సింగం, రమేశ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్‌ను అందరూ నిషేధించాలి

● మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్: ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ నిషేధించాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన బాలుర గురుకుల కాలేజీలో నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా. రామకృష్ణరావు, కాలేజీ ప్రిన్సిపాల్ బలరాం, సిబ్బంది పాల్గొన్నారు.



నర్సాపూర్: కాలేజీలో ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, విద్యార్థులు

కౌడిపల్లిలో ..

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో స్వచ్ఛతాహీ సేవలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం, పాలశీతలీకరణ కేంద్రం మధ్యలోని చెత్తను ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్‌బీఐ మేనేజర్ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్మికులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతను ప్రతీ ఒక్కరు పాటించాలన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కమల, నిర్మల ఏఎన్ఎం శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలో ..

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పట్టణంలోని 6, 7 వార్డుల్లో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా శుక్రవారం మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జానకిరాం సాగర్ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ మహేశ్ వార్డులో డ్రైనేజీలను చెట్ల పొదలు తొలగించి, స్వచ్ఛ ఆటో ట్రాక్టర్ల ద్వారా డంపుయార్డ్‌కు తరలించారు. ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వనజ, శంసున్నిసా బేగం, కోఆప్షన్ సభ్యులు గంగాధర్, అశోక్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్): పరిసరాలు శుభ్రం చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్‌బీఐ మేనేజర్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

● జిల్లా విద్యాధికారి రాధాకిషన్

హవేళిఘణాపూర్(మెదక్): విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మండల స్థాయి కళా ఉత్సవాలు శుక్రవారం మండల కేంద్రం హవేళిఘణాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కళా ఉత్సవ్ పోటీల్లో మండలంలోని ఆయా పాఠశాల విద్యార్థులు పాల్గొని పాటలు, నృత్యం, నటన, మిమిక్రీ పలు రకాల ప్రదర్శనలతో అలరించారు. నృత్య విభాగంలో రోజా బృందం, (హవేళిఘణాపూర్), సింగిల్ జోషిక (కూచన్‌పల్లి), పాటలు శరబయ్య(బూరుగుపల్లి), మిమిక్రీ విన య్, సాయిచరణ్, చిత్రలేఖనం వినయ్ ప్రతిభకనబర్చారు. ఎంఈఓలు మధుమోహన్, నీలకంఠం, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డీఈఓ రాధాకిషన్

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కళా ఉత్సవ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొంటారని ఎంఈఓ వెంకటేశం తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

అల్లాదుర్గం(మెదక్): పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా మండల పరిధిలోని చిల్వెర గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇళ్లలో నీటి నిల్వ చేసే హౌజ్‌లు, ఇతర పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లింగప్ప, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తునికిలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికిలో ఏఎన్ఎం లక్ష్మి ఫ్రైడే డ్రైడే నిర్వహించి పలు కాలనీల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుగుణ, ఆశవర్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిల్వెరలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

ఎంపీడీఓ కార్యాలయం పరిశీలన

హవేళిఘణాపూర్(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ ఎల్లయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపడుతున్న పనులు, రికార్డుల నిర్వాహణ, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ సెక్రెటరీలు, గ్రామ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీఓ రవీశ్వర్‌గౌడ్‌ను ఆదేశించారు. ఇందులో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మారుతి ఉన్నారు.

రికార్డుల పరిశీలన

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య పలు రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలోని 2021–22 నుంచి 2023–24 వరకు పూర్తిస్థాయిలో సమగ్రంగా ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈ రికార్డులు ఎప్పటికప్పుడూ పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రంగాచార్యులు, ఎంపీడీఓ విఠల్, ఎంపీఓ రియాజొద్దీన్, మండల పర్యవేక్షులు రఘునాథ్ రావు తదితరులు ఉన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈఓ ఎల్లయ్య

ఓపెన్ స్కూల్ విద్యార్థులకు వరం



ఓపెన్ స్కూల్ పోస్టర్ విడుదల చేస్తున్న మండల విద్యాధికారి ప్రతాప్‌రెడ్డి

పాపన్నపేట(మెదక్): బడి మానేసిన పిల్లలకు ఓపెన్ స్కూల్ ఒక వరమని మండల విద్యాధికారి ప్రతాప్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆయన ఓపెన్ స్కూల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ కారణాలతో మధ్యలో బడి మానేసిన పిల్లలు, ఓపెన్ స్కూల్‌లో చేరాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం మహేశ్వర్, కో–ఆర్డినేటర్ రియాజ్, టీచర్లు వెంకటేశం, అంజాగౌడ్, ప్రవీణ్, కృష్ణకాంత్, యాదయ్య, అనిల్, నర్సింలు, నింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తే జరిమానా

● భాగిర్థిపల్లి గ్రామంలో తీర్మానం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని భాగిర్థిపల్లి గ్రామంలో మద్యం విక్రయించొద్దని గ్రామస్తులు తీర్మానం చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ వద్ద సమావేశమైన గ్రామస్తులు మద్యం విక్రయాలు నిషేధం విధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరు మద్యం విక్రయించిన రూ.10 వేల జరిమానా చెల్లించాలన్నారు. మద్యం విక్రయించగా గమనించి పట్టించిన వారికి రూ. 1000 నజరాన అందిస్తామన్నారు. ఈ తీర్మానం అక్టోబర్ 5వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని గ్రామస్తులు అన్నారు.

ఉద్యోగుల పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

● తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

చిన్నశంకరంపేట(మెదక్): ఉపాధ్యాయ ఉద్యోగుల పీఆర్‌సీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని మిర్జాపల్లి, సూరరాం, ధరిపల్లి, చందంపేట, రుద్రారం పాఠశాలల్లో సభ్యత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు రావాల్సిన డీఏలను విడుదల చేయాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ సభ్యత్వ బాధ్యులు వై.మాధవి, రఘుషా, ఆంజనేయులు, మహేశ్, శ్రీహరి, ఉపాధ్యాయులు మంగరాణి, మంగ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నిరసన



టేక్మాల్‌లో ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

టేక్మాల్(మెదక్): పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో అల్లాదుర్గం సీఐ రేణుకకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప మాట్లాడుతూ.. అధికార పార్టీలో ఉండి దాడులు చేస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని అశాంతి గురి చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తే సహించమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ప్రతీకార దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇందులో నాయకులు సిద్దయ్య, సలీమ్, రవి, సుధాకర్, బసంత్‌రావ్, గోవిందచారి, మల్లేశం, యాదయ్య, రాజేందర్, మహేందర్, రమేశ్‌నాయక్, సంగయ్య, సాయిబాబ, కిష్టయ్య, చంద్రశేఖర్, దుర్గయ్య పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గించొద్దు

ప్రాథమిక సహకార సంఘం అనేది ఏ రాజకీయ పార్టీకి అనుబంధ సంస్థ కాదని ఎవరు జోక్యం చేసుకొని రాజకీయం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కల్గించొద్దని అల్లాదుర్గం సీఐ రేణుక తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్న ఒక చిన్నపాటి బ్యాంకు వ్యవస్థగా సొసైటీలో రిజిస్ట్రేషన్ చేసుకొని పని చేస్తుందని తెలిపారు. ఏ రాజకీయ పార్టీలు కూడా ప్రజల శాంతికి భంగం కలిగించిన, చట్ట విరుద్ధమైన చర్యలు చేసినా.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులకు చేయూతనివ్వడం అభినందనీయం

చిన్నశంకరంపేట(మెదక్): మంజీరా ఉత్పత్తుదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చేయూత ఇవ్వడం అభినందనీయమని నార్సింగి తహసీల్దార్ కరీం, ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. శుక్రవారం నార్సింగి రైతు వేదికలో మంజీరా ఉత్పత్తుదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏకలవ్య ఫౌండేషన్ మూడో వార్షికోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. తమ సంస్థలో ఇప్పటికే 330 మంది సభ్యులున్నారని తెలిపారు. నూతన సభ్యులుగా చేరాలనుకునే రైతులు సభ్యత్వ రుసుం చెల్లించి చేరాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ అహ్మద్ మోహినొద్దీన్, ఈఓ నాగభూషణం, నార్సింగి ఏఈఓలు విజృంభణ, దివ్య, రమ్య, మమత, పాలకవర్గ సభ్యులు జంగం స్వామి, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మంజీరా రైతు ఉత్పత్తుల సంస్థ నివేదిక చదివి విన్పిస్తున్న సంస్థ ప్రతినిధి స్వామి



నిజాంపేట తహసీల్దార్ కార్యాలయంలో..



మెదక్ మున్సిపాలిటీ: జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, పోలీసు సిబ్బంది

బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

జిల్లా వ్యాప్తంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దామని పేర్కొన్నారు.



చిన్నశంకరంపేటలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చేగుంట తహసీల్దార్ కార్యాలయంలో..



అల్లాదుర్గం బీజేపీ కార్యాలయంలో..



పెద్దశంకరంపేటలో ..



తూప్రాన్: బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ **తెగుళ్లతో జాగ్రత్తగా ఉండాలి**



నర్సాపూర్ రూరల్: వరి పంటపై సోకుతున్న తెగుళ్లతో జాగ్రత్తగా ఉండాలని నర్సాపూర్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి సంధ్యారాణి రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని సీతారాంపూర్‌లో వరి పంట పొలాలను పరిశీలించారు. వరి పంటపై కాండం కుళ్లు తెగులు ఆశించినట్లు గుర్తించారు. రైతులు వ్యవసాయ అధికారుల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దీపిక, ఏఈఓ చంద్రవేణి ఉన్నారు.

◆ **తపస్ నూతన కార్యవర్గం ఎన్నిక**

పెద్దశంకరంపేట(మెదక్): మండల తపస్(టీపీయూఎస్) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లం, చల్లా లక్ష్మణ్ మాట్లాడారు. మండల తపస్ అధ్యక్షుడిగా రవి, ప్రధాన కార్యదర్శిగా కాన్షీరాం జాదవ్‌లు ఎన్నికయ్యారన్నారు.

◆ **వృద్ధురాలి అప్పగింత**

నర్సాపూర్: వృద్ధురాలిని ఐసీడీఎస్ అధికారులు శుక్రవారం వృద్ధాశ్రమంలో అప్పగించారు. ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీఓ సరళకుమారి, శివ్వంపేట మండల సూపర్‌వైజర్ సంతోష శుక్రవారం పట్టణంలో ఉన్న వృద్ధురాలిని తీసుకుపోయి విజన్ ఓల్డ్ ఏజ్ హోంలో అప్పగించారు. వారి వెంట అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, స్వాతి ఉన్నారు.

◆ **సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ కృషి**

హవేళిఘణాపూర్(మెదక్): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ ముందుంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంగయ్య అన్నారు. శుక్రవారం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

◆ **విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ**

పాపన్నపేట(మెదక్): మండలంలోని నర్సింగరావుపల్లి గిరిజన తండాలోని ప్రాథమిక పాఠశాలలో తొమ్మిదేళ్లుగా పని చేసిన టీచర్ శైలజ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులకు ఆమె స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్‌రావు, చిరంజీవి, అంజాగౌడ్, భట్టు నాగరాజు, సంధ్యారాణి, హరిసింగ్, గిరిజనులు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **బీజేపీలో చేరికలు**

మనోహరాబాద్(తూప్రాన్): గజ్వేల్ నియోజకవర్గంలోని మనోహరాబాద్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్ శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ముప్పిరెడ్డిపల్లికి చెందిన ప్రజాప్రతినిధి సత్యనారాయణ, కాళ్లకల్‌కు చెందిన మహేశ్, బాలేష్‌యాదవ్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు మల్లేశ్, నాయకులు తదితరులు ఉన్నారు.

◆ **ఉచిత కంటి పరీక్షలు**

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు స్వామి వివేకానంద యువజన సంఘం వారి సౌజన్యంతో ఆర్‌వీఎం ఆస్పత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో రాంపూర్‌లో సుమారుగా 95 మంది పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌వీఎం ఆస్పత్రి డాక్టర్ అపూర్వ, సంధ్య, అస్రఫ్, వివేకానంద యూత్ వ్యవస్థాపకుడు, ప్రముఖ సంఘ సేవకుడు రమేశ్, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, పీఆర్ఓ సంతోష్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **రాజిపేటలో..**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. శుక్రవారం హైదరాబాద్ మల్లారెడ్డి ఆస్పత్రి డాక్టర్ సుప్రియ, కంటివైద్యురాలు అంజలి రోగులకు కంటి పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఓ హరికృష్ణ, మాజీ సర్పంచ్ లింగంగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగారం తదితరులు పంపిణీ చేశారు.

◆ **బీఆర్ఎస్ తీరు మార్చుకోవాలి**

చిన్నశంకరంపేట(మెదక్): దుబ్బాకలో కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించేందుకు వచ్చిన మంత్రి కొండా సురేఖ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు అల్లరి చేయడం దారుణమని నార్సింగి కాంగ్రెస్ మండల నాయకులు విమర్శించారు. శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి యాదగిరి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గోవర్ధన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేష్, సత్యనారాయణ, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆకర్షిస్తున్న ది చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్

మూసాపేట: మెదక్ టౌన్ చేగుంట రోడ్డులోని మాయా గార్డెన్స్‌లో ది చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ వారు దసరా, దీపావళి సంబరాల్లో భాగంగా ఈ నెల 25వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి రాత్రి వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



కొనుగోలు చేస్తున్న వినియోగదారులు